**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ : 08-2-2026** **సమయం19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. మలేషియాలో రెండు రోజుల పర్యటన ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వదేశానికి తిరిగి వచ్చారు. మోదీ పర్యటన సందర్భంగా అనేక రంగాలలో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.
2. దేశంలో నక్సలిజంను మార్చ్ 31 నాటికి పూర్తిగా నిర్మూలయిస్తామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు.
3. దీర్ఘకాలిక ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం సీజీహెచ్ఎస్‌లో ఆయుష్ సేవలను చేర్చినట్లు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ చెప్పారు.
4. ICC టీ 20 ప్రపంచ కప్పు పోటీలో ఈ రోజు జరిగిన మ్యాచ్ లో ఇంగ్లండ్ నేపాల్ ను ఓడించింది.

.....................................................

## REV. NEW DAY PM-MALAYSIA VISIT:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు మలేషియాలోని కౌలాలంపూర్‌లో మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో విస్తృత స్థాయి చర్చలు జరిపారు. రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడం, ఆర్థిక ఇన్నోవేషన్ భాగస్వామ్యాన్ని మరింత పెంచడం ఈ చర్చల ప్రధాన లక్ష్యంగా నిలిచాయి. ఈ సందర్భంగా విపత్తు నిర్వహణ, ఆడియో–విజువల్ సహ నిర్మాణం, అవినీతి నిరోధం నియంత్రణ, సెమీకండక్టర్ అభివృద్ధి, ఆరోగ్యం వైద్యం,

స్కాలర్‌షిప్‌ల ఏర్పాటు, అలాగే ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ మలేషియాకు చెందిన పేయ్‌నెట్ మధ్య ఒప్పందం వంటి అంశాలపై రెండు దేశాల మధ్య పలు ఒప్పందాలు పత్రాల మార్పిడి జరిగింది. భారత్–మలేషియా సహకారం సముద్ర భద్రత, రక్షణ ఉగ్రవాద వ్యతిరేక చర్యల రంగాల్లో మరింత విస్తరిస్తుందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరి స్పష్టమైనదని, ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలు లేకుండా, ఎలాంటి రాజీ లేకుండా కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. **...........Bite ..........**

ఇంధనం, మౌలిక సదుపాయాలు, తయారీ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ రంగాల్లో కూడా ద్వైపాక్షిక సహకారం బలపడుతోందని ఆయన పేర్కొన్నారు. సముద్ర పొరుగు దేశాలుగా భారత్–మలేషియాలకు ప్రత్యేక బంధం ఉందని, ప్రజల మధ్య బలమైన సంబంధాలు మలేషియాలో ఉన్న ప్రవాస భారతీయ వలస సమాజం దీనికి ఆధారమని ఆయన చెప్పారు. ఆడియో–విజువల్ సహ నిర్మాణ ఒప్పందం సినిమాలు సంగీత రంగాల్లో, ముఖ్యంగా తమిళ సినీ పరిశ్రమలో పరస్పర మార్పిడులకు దోహదపడుతుందని తెలిపారు. Bite విశ్వవిద్యాలయాల ఎక్స్ఛేంజి కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్ భాగస్వామ్యాన్ని విస్తరించే కార్యక్రమాలను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో విద్యా పరిశోధనలు అధ్యయనాలను ప్రోత్సహించేందుకు తిరువళ్ళువర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. ప్రధానమంత్రి మోదీ సీఈఓల సమావేశంలో కూడా పాల్గొని, వివిధ రంగాల్లో పెట్టుబడి అవకాశాలు సహకార మార్గాలపై చర్చించారు. అంతకుముందు ప్రధానమంత్రి ఆసియాన్ పట్ల భారత్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఆసియాన్ చైర్మన్‌గా మలేషియాకు అభినందనలు తెలిపారు. ఆసియాన్–ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్ (AITIGA) సమీక్షను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఇరు పక్షాలు అంగీకరించాయని ఆయన చెప్పారు.

**...........Bite ..........**

ఇండో–పసిఫిక్ ప్రాంతం వృద్ధికి ప్రధాన ఇంజిన్‌గా ఎదుగుతోందని, ఈ ప్రాంతంలో అభివృద్ధి, శాంతి, స్థిరత్వం కోసం భారత్–మలేషియా కలిసి పనిచేస్తున్నాయని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి అధికారిక పర్యటన గురించి వివరాలు తెలియచేసిన విదేశాంగ శాఖ తూర్పు వ్యవహారాల కార్యదర్శి పి. కుమారన్ మాట్లాడుతూ, సెమీకండక్టర్లు సహకారంలో కీలక రంగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌తో పాటు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఈ-గవర్నెన్స్, సైబర్ భద్రత, కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్ చెల్లింపుల అనుసంధానాల్లో సహకారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మలేషియా–ఇండియా డిజిటల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇరు దేశాల మధ్య ఉగ్రవాద వ్యతిరేక సహకారం మానవ అక్రమ రవాణా, హింసాత్మక అతివాదం వంటి అంతర్జాతీయ నేరాలను కూడా కవర్ చేస్తుందని, జాతీయ భద్రతా సంభాషణా వ్యవస్థ ద్వారా దీనిని కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు.

మలేషియాకు మూడవ అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి మోదీ భారతీయ సంతతికి చెందిన వారు, భారత మాజీ సైనికులతో కూడా సమావేశమయ్యారు. రెండు రోజుల పర్యటనను ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా జారీ చేసిన ఉమ్మడి ప్రకటనలో ఇరు దేశాలు 2024లో స్థాపితమైన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నాయి.

...........NSD

**CHHATTISHGARH-AMIT SHAH:**

ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు నక్సల వ్యతిరేక చర్యలు అభివృద్ధి పనులపై సమీక్షించేందుకు రెండు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. భద్రతా కేంద్రీకృత వ్యూహం, మౌలిక వసతుల బలోపేతం, నక్సలైట్ల ఆర్థిక నెట్‌వర్క్‌లపై కఠిన చర్యలు లొంగుబాటు విధానం సానుకూల ఫలితాలను ఇచ్చాయని ఆయన చెప్పారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. ఒకప్పుడు నక్సల్ హింసకు కేంద్రమైన ఛత్తీస్‌గఢ్, ఇప్పుడు బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వంలో అభివృద్ధికి ప్రతీకగా మారిందని అన్నారు. క్రీడలు,

ఫోరెన్సిక్  సాంకేతిక విద్యను ప్రోత్సహిస్తూ, సంస్కృతి  సంప్రదాయాలను పరిరక్షిస్తూ రాష్ట్ర యువత ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, పోలీసు పరిపాలన  కేంద్ర భద్రతా సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. అనంతరం నవా రాయ్‌పూర్‌లో "ఛత్తీస్‌గఢ్ @25: షిఫ్టింగ్ ద లెన్స్" అనే జాతీయ సదస్సులో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

............NSD

భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం రైతులకు నష్టం కలిగిస్తుందని సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియోను ప్రభుత్వం ఖండించింది. ఈ వాదన తప్పుదారి పట్టించేదని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ యూనిట్ తెలిపింది. అపోహలు సృష్టించాలనే ఉద్దేశంతో ఏఐ ద్వారా రూపొందించిన వీడియోను ప్రసారం చేస్తున్నారని పేర్కొంది. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంలో దేశ వ్యవసాయం  పాడి రంగాలపై ఎలాంటి రాజీ జరగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

............NSD

ఆదాయ పన్ను ముసాయిదా నియమాలు  ఫారాలు–2026పై అభిప్రాయాలను ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ నెల 22 వరకు ఆదాయ పన్ను అధికారిక పోర్టల్ ద్వారా అభిప్రాయాలు పంపవచ్చని తెలిపింది. పారదర్శకతను పెంపొందించి, సమర్థవంతమైన నియమాల రూపకల్పనకు ప్రజల భాగస్వామ్యాన్ని నిర్ధారించేందుకు ఉద్దేశించిందని ప్రభుత్వం తెలియచేసింది.

............NSD

యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (UIDAI) ద్వారా పాఠశాల పిల్లల కోసం తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్లు ఒక కోటికి పైగా పూర్తయ్యాయని ఎలక్ట్రానిక్స్  ఐటీ మంత్రిత్వ శాఖ తెలిపింది. కేవలం ఐదు నెలల్లో 83 వేల పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు

నిర్వహించి ఈ లక్ష్యాన్ని సాధించినట్లు పేర్కొంది. 7 నుంచి 15 ఏళ్ల వయస్సు గల పిల్లలకు 2025 అక్టోబర్ 1 నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు ఫీజులను మాఫీ చేసినట్లు తెలిపింది.

...........NSD

**JADHAV-AYUSH AND CGHS:**

ఆరోగ్య సేవలను మెరుగుపరచేందుకు కేంద్ర ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకుంటోందని కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ అన్నారు. ఈ రోజు ఛత్రపతి సంభాజీనగర్‌లో ఆయుష్  సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం మాట్లాడుతూ మధుమేహం, రక్తపోటు, ఒత్తిడి వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులను ఎదుర్కొనేందుకు  దీర్ఘకాలిక ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు సీజీహెచ్ఎస్‌లో ఆయుష్ సేవలను చేర్చినట్లు చెప్పారు. పట్టణ  గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్  సీజీహెచ్ఎస్ సదుపాయాలను విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, దీనివల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు  వారి కుటుంబాలకు లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు.

...........NSD

**DAY-IMD WEATHER**:

భారత వాతావరణ శాఖ ప్రకారం, ఉత్తరాఖండ్‌లో కొన్ని ప్రాంతాల్లో రేపటి వరకు ఉదయం  రాత్రి సమయాల్లో ఘనమైన పొగమంచు పరిస్థితులు కొనసాగనున్నాయి. రేపటి నుంచి ఈ నెల 11 వరకు జమ్మూ–కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్  ఉత్తరాఖండ్‌లలో ఒంటరిగా నుంచి చెల్లాచెదురుగా వర్షాలు  హిమపాతం కురిసే అవకాశం ఉందని తెలిపింది. వచ్చే రెండు రోజుల్లో దేశం వాయువ్య ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల సెల్సియస్ వరకు క్రమంగా పెరుగుతాయని పేర్కొంది.

...........NSD

**THAILAND VOTING:**

థాయ్‌లాండ్‌లో హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ సభ్యుల ఎన్నిక కోసం ఓటింగ్ కొనసాగుతోంది. ఎన్నికైన శాసనసభ్యుల సాధారణ మెజారిటీ తదుపరి ప్రధానమంత్రిని ఎంపిక చేయనుంది. కొత్త రాజ్యాంగం ముసాయిదా తయారీ ప్రారంభించాలా అనే అంశంపై రాజ్యాంగ రిఫరెండంలో కూడా ఓటర్లు పాల్గొంటున్నారు. 2014 తిరుగుబాటు అనంతరం సైనిక పాలనలో రూపొందించిన 2017 రాజ్యాంగం ప్రస్తుతం అమల్లో ఉంది. జీవన వ్యయం, ఆర్థిక పునరుద్ధరణ, రాజకీయ సంస్కరణలు ఎన్నికల ప్రచారంలో ప్రధాన అంశాలుగా నిలిచాయని స్థానిక మీడియా తెలిపింది. గత డిసెంబరులో ప్రధాని అనుటిన్ చార్న్విరకుల్ పార్లమెంట్‌ను రద్దు చేసిన అనంతరం ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. కంబోడియాతో భూసరిహద్దు ఉద్రిక్తతల నడుమ ఈ ఎన్నికలు జరుగుతుండగా, మూడు సంవత్సరాల్లో మూడు సార్లు ప్రభుత్వాలు మారిన థాయ్‌లాండ్ ప్రస్తుతం అత్యంత కలతభరిత కాలాన్ని ఎదుర్కొంటోంది.

...........NSD

షూటింగ్‌లో, న్యూఢిల్లీ లో జరుగుతున్న ఆసియన్ రైఫిల్/పిస్టల్ ఛాంపియన్‌షిప్ 2026లో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్‌కు చెందిన అర్జున్ బబుటా ఎలావెనిల్ వలరివన్ ప్రపంచ రికార్డు ఛాంపియన్‌షిప్ రికార్డు నెలకొల్పుతూ స్వర్ణ పతకం గెలుచుకున్నారు. ఫైనల్‌లో 505 పాయింట్లు సాధించి తమ ఆసియన్ టైటిల్‌ను విజయవంతంగా కాపాడుకున్నారు.

...........NSD

Icc టీ 20 ప్రపంచ కప్పు పోటీలో ఈ రోజు జరిగిన మ్యాచ్ లో ఇంగ్లండ్ నేపాల్ ను ఓడించింది. ముంబై లో ఈ రోజు జరిగిన మ్యాచ్ లో ముందు టాస్ గెలిచి బాటింగ్ చేసిన ఇంగ్లండ్ 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేయగా, బదులుగా నేపాల్ 180 పరుగులు మాత్రం చేయగలిగింది.

...........NSD

**REV. NEW DAY PM-MALAYSIA VISIT (WITH V/C)**

Prime Minister Narendra Modi today held wide-ranging talks with his Malaysian counterpart Anwar Ibrahim in Kuala Lumpur, focusing on boosting defence and security ties and enhancing economic and innovation partnership. A range of agreements and documents were exchanged between the two sides, covering cooperation in disaster management, audiovisual co-production, combating and preventing corruption, semiconductor development, health and medicine, institution of scholarships and agreement between NPCI International Payments Limited and PAYNET of Malaysia. Prime Minister Modi said cooperation between India and Malaysia will expand in maritime security, defence and counter-terrorism. He reiterated that India's position on terrorism remains firm, with no double standards and no compromise. Mr Modi highlighted that bilateral cooperation between the two sides is also strengthening across energy, infrastructure, manufacturing, and the digital economy. He also said India and Malaysia share a special bond as maritime neighbours, supported by strong people-to-people links and the presence of a large Indian diaspora in Malaysia. He said the audiovisual co-production agreement will promote exchanges in film and music, particularly Tamil cinema. He also referred to initiatives aimed at expanding university exchanges, skill development, and start-up engagement. In line with this, India has also announced the establishment of Thiruvalluvar Centre to promote academic research and studies. Prime Minister Modi also participated in a CEOs' conference where investment opportunities and avenues for collaboration across various sectors were discussed. Phison Electronics Corporation's Founder and CEO Pua Khein Seng India's vision for the semiconductor industry. Earlier, the Prime Minister reaffirmed India's commitment to ASEAN and congratulated Malaysia on its chairmanship of ASEAN. He said both sides agreed to

complete the review of the AITIDA( ASEAN-India Trade in Goods Agreement) at the earliest. He added that the Indo-Pacific region is emerging as an engine of growth and that India and Malaysia are working together for development, peace, and stability in the region.Summarising the official visit of the PM Secretary (East) P. Kumaran said semiconductors remain a key area of cooperation. He said that the Malaysia-India Digital Council has been formed to advance engagement in the semiconductor ecosystem as well as digital public infrastructure, e-governance, cybersecurity, artificial intelligence, fintech, and payment linkages. . In a join statement both nations committed to further strengthen the Comprehensive Strategic Partnership established in 2024

**CHHATTISHGARH-AMIT SHAH:**

Union Home Minister Amit Shah held two high-level meetings in Chhattisgarh's capital Raipur today to review anti-Naxal operations and various development works. In a message posted on social media, the Union Home Minister said that the security-centric strategy, strengthening of infrastructure, crackdown on Naxal financial networks, and the surrender policy have yielded positive results. Mr Shah reiterated that Naxalism is set to be completely eliminated before the thirty-first of March this year. Mr Shah said, once a stronghold of Naxal violence, Chhattisgarh has now become a symbol of development under the BJP’s double-engine government. He added, the youth of the state are moving ahead by promoting sports, forensic and technical education, while also preserving their culture and traditions. Chief Minister Vishnu Deo Sai, Deputy Chief Minister Vijay Sharma, senior officials of the police administration and Central security agencies attended the meetings.

The Government has debunked a video circulating on social media claiming that the India-US trade agreement will harm Indian farmers. The Fact Check Unit of the Press Information Bureau (PIB) informed that the claim is misleading. The Unit added that the AI-generated video is being circulated with the intent to spread confusion. The Government further said that no compromise has been made on the country's agriculture and dairy sectors, in the India-US trade agreement.

<><><>

The Government has invited comments from the public and stakeholders on Draft Income-tax Rules and Forms, 2026. Comments can be sent till 22nd of this month on the official portal of Income Tax. The income tax office informed that Draft rules are in public domain. It said that this move aims to promote transparency and ensure a participative and effective rule-making process.

<><><>

Over one crore mandatory biometric updates (MBUs) for school-children have been completed by Unique Identification Authority of India-UIDAI. Ministry of Electronics and IT said, UIDAI Regional Offices and education departments of states, worked in mission mode to hold MBU camps in 83 thousand schools in just five months. In order to incentivise children to complete MBU and to make the service accessible to all, UIDAI had waived off the charges in the age group of 7-15, from 1st October 2025 to 30 September this year.

<><><>

In Shooting, India's Arjun Babuta and Elavenil Valarivan set a world record and a Championship record on their way to winning gold in the 10m air rifle mixed team event at the Asian Rifle/Pistol Championship 2026 in New Delhi today. The Indian pair combined to score 505 points in the final to successfully defend their Asian title.

**JADHAV-AYUSH AND CGHS:**

Union Minister of State for AYUSH, Prataprao Jadhav, today inaugurated an AYUSH and CGHS Wellness Centre in Chhatrapati Sambhajinagar. Speaking after the inauguration, the Minister said, Central Government is taking strong steps to improve healthcare services. He said, the Centre in it will provide Ayurveda and other traditional systems of medicine under the Central Government Health Scheme, offering preventive and holistic healthcare alongside allopathic treatment. He said AYUSH services were added under CGHS to address rising lifestyle-related illnesses such as diabetes, high blood pressure and stress, and to promote long-term health and immunity. Mr Jadhav added that the government is focusing on preventive healthcare and plans to expand AYUSH and CGHS facilities in both urban and rural areas, benefiting central government employees, pensioners and their families.

**DAY-IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast dense fog conditions during morning and night hours at isolated places over Uttarakhand till tomorrow. According to IMD, a wet spell with isolated to scattered rainfall and snowfall is expected over Jammu-Kashmir, Ladakh, Himachal Pradesh and Uttarakhand from tomorrow till the 11th of this month. The weather agency has said that there will be a gradual rise in minimum temperature over the northwest parts of the country by two degree celcius during the next two days.

**THAILAND VOTING:** In Thailand, voting is underway to elect members of the House of Representatives. A simple majority of elected lawmakers will select the next Prime Minister. Thai voters are also participating in a constitutional referendum asking whether to begin drafting a new constitution.